నాసిరకంగా డ్రైనేజీల నిర్మాణం

- అధికారుల పర్యవేక్షణ కరువు
- జేబులు నింపుకుంటున్న 'పచ్చ' కాంట్రాక్టర్లు

పామిడి: డ్రైనేజీలను నాసిరకంగా నిర్మిస్తూ టీడీపీ నాయకులు జేబులు నింపుకుంటున్నారు. వివరాలు.. పామిడిలో గతంలో వేసిన సీసీ రోడ్లకు కూటమి ప్రభుత్వం ఇటీవల డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టింది. డ్రైనేజీ కాలువ నిర్మాణం పనులు తెలుగు తమ్ముళ్లు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతి పనీ పచ్చ నేతలే కాంట్రాక్ట్ చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చి పనులు చేపడుతున్నా పచ్చ కాంట్రాక్టర్లను అడిగే నాథులే కరువయ్యారు. దీంతో నాసిరకం పనులు పచ్చనేతల జేబులను పచ్చనోట్లతో నింపుతోంది. ఇదీ ప్రస్తుతం పంచాయతీ 14వ ఫైనాన్స్ కింద రూ.60 లక్షలు బ్యాక్‌లాగ్ అభివృద్ధి నిధుల ద్వారా చేపడుతున్న పామిడిలోని నాసిరకం డ్రైనేజీల పరిస్థితి. పామిడి పంచాయతీలోని సీసీ రోడ్లు గల వార్డుల్లో డ్రైనేజీల నిర్మాణానికి పచ్చ నేతలు కాంట్రాక్ట్ పొందారు. వార్డుల్లోని సీసీ రోడ్లు ఉన్న వీధుల్లో నాసిరకంగా డ్రైన్‌ల నిర్మాణం చేపట్టారు. కాంట్రాక్టర్లుగా అవతారమెత్తిన పచ్చనేతలు ఆడిందే ఆట... పాడిందే పాట అయ్యింది. ఈ డ్రైనేజీ నిర్మాణాలను పర్యవేక్షించేవారే కరువయ్యారు. దీంతో వారు ఇష్టారాజ్యంగా డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. ఒక నిర్దిష్ట కొలత, ఒక క్రమబద్ధం కాకుండా వంకర, టింకరగా, నిడివి తక్కువతో ఈ డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. సంబంధిత ఉన్నతాధికారులు నిర్మాణ పనుల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు.


పామిడిలోని గుండప్పరావు కాలనీలో నిర్మించిన గంటల వ్యవధిలోనే దెబ్బతిన్న డ్రైనేజీ

ఇది పచ్చ కాంట్రాక్టర్లకు వరంగా మారింది. నాసిరకం నిర్మాణాలు పచ్చ కాంట్రాక్టర్లను కాసులపంట కురిపిస్తోంది. డ్రైన్‌లు నాసిరకంగా నిర్మిస్తుండడంతో మూనాళ్ల ముచ్చటగా మారాయి. వీధుల్లో గతంలో ప్రజలు తమ ఇళ్ల వద్ద వ్యక్తిగతంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకున్న డ్రైనేజీలను కాదని.. పచ్చ కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి వాటిని కూల్చి వేసి నాసిరకపు డ్రైన్‌ల నిర్మాణాలు చేపడుతుండడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మించిన గంటల వ్యవధిలోనే స్థానిక గుండప్పరావు కాలనీలోని డ్రైన్ దెబ్బతినడం నాసిరకం నిర్మాణానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీలను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


గుండప్పరావు కాలనీలో వంకర, టింకరగా నిర్మించిన డ్రైనేజీ

పనులు నాసిరకంగా ఉంటే బిల్లులు ఆపుతాం



పనులు నాసిరకంగా ఉంటే బిల్లులు నిలుపుదల చేస్తాం. పామిడి మున్సిపాలిటీగా ఉన్న సమయంలో విడుదలకు నోచుకున్న 14వ ఫైనాన్స్ కింద రూ. 60 లక్షలు నిధులు సద్వినియోగానికి నోచుకోలేదు. దీంతో పామిడిలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో ఈ నిధులతో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేట్టాం. డ్రైనేజీ నిర్మాణాలను పర్యవేక్షిస్తాం. నాసిరకంగా ఉన్న డ్రైనేజీలకు బిల్లులు మంజూరు చేసే ప్రసక్తే లేదు.

- సీ అశ్వర్థనాయుడు, ఈఓఆర్డీ, పామిడి

క్లుప్తంగా

ఆరోగ్య కేంద్రంలో మందుబాబుల ఆగడాలు


ఆస్పత్రి ఆవరణలో పడి ఉన్న ఖాళీ మద్యం సీసాలు, గ్లాసులు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా అంబేడ్కర్ కాలనీలో ఉన్న అర్బన్ ఆరోగ్య కేంద్రం మందుబాబులకు ఆవాసంగా మారింది. రాత్రి, పగలు తేడా లేకుండా ఆసుపత్రి ఆవరణలోనే మందుబాబులు యథేచ్ఛగా మద్యం సేవిస్తున్నారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణం ఖాళీ మందు సీసాలతో, వాటర్ ప్యాకెట్లు, బీడీ ముక్కలతో నిండిపోయింది. చీకటి పడిన తర్వాత మందుబాబులు ఇక్కడికి చేరుతున్నారు. తప్పతాగి ఆసుపత్రి కిటికీ అద్దాలు సైతం ధ్వంసం చేశారు. కోడిగుడ్లు, రాళ్లు విసురుతుండటంతో భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు.

'ఐదుకల్లు' సేవలు చిరస్మరణీయం


సదాశివన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

తాడిపత్రి రూరల్: స్వాతంత్య్ర సమరయోధులు, ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఐదుకల్లు సదాశివన్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ నాయకులు కొనియాడారు. పట్టణంలోని గన్నెవారిపల్లి శ్రీ అన్నపూర్ణమ్మ కాలనీలో ఆదివారం ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, ఇతర నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలక్రిష్ణ, సూర్యనారాయణ, సుంకమ్మ, రామలక్ష్మి, చెన్నమ్మ, నాగరాజు, రవీందర్ పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ నేతల బైకు ర్యాలీ


పామిడిలో ఆర్‌ఎస్‌ఎస్ బైకు ర్యాలీ దృశ్యం

పామిడి: పామిడిలో ఆదివారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వారు కాషాయ జెండాలు చేతబూని భారత్‌మాతాకు జై అంటూ నినాదాలతో సరస్వతీ ఉన్నత విద్యామందిరం వరకూ ర్యాలీ చేపట్టారు. అక్కడ సమావేశంపై ఆర్‌ఎస్‌ఎస్ విధి విధానాలపై వక్తలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం


వివాహానికి హాజరైన అనంత వెంకటరామిరెడ్డి, సాకే శైలజానాథ్

శింగనమల: మండలంలోని శివపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పత్రా తిరుపతయ్య కుమారుడి వివాహానికి ఆదివారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటారామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ నాయకుడు వీరాంజనేయులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు పూల ప్రసాద్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కోన మురళీధర్ రెడ్డి

పెద్దపప్పూరు: మండలంలోని చిన్నపప్పూరు మౌర్యా జూనియర్ కళాశాలలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అనంతపురం నగరానికి చెందిన వైద్యుడు కోన మురళీధర్ రెడ్డి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేశారు. మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మౌర్యా కళాశాల ప్రిన్సిపాల్ లక్కినేని ఆంజనేయులు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుడు ధ్రువనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల ఉద్యమం జయప్రదం చేయండి

గుత్తి: పట్టణంలో సోమవారం నుంచి నిర్వహించనున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. గుత్తిలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు గోవర్దన్‌రెడ్డి, పీరా, జిల్లా నాయకుడు సుభాష్‌రెడ్డి మాట్లాడారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోవడానికి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సీవీ రంగారెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, కేవీ రమణ, మున్సిపాలిటీ వింగ్ అధ్యక్షుడు షఫి, పట్టణ ప్రచార కార్యదర్శి వెల్డింగ్ రవూఫ్, జిల్లా నాయకులు రంగస్వామి, రామరంగారెడ్డి, రామసుబ్బారెడ్డి, హరినాథ్ రెడ్డి,ఫయాజ్, మండల సీనియర్ నాయకులు హరి, తోళ్లషాపు హరి, పవన్, హరినాథ్‌రెడ్డి, దేవా, రఘు, జనార్దన్ రెడ్డి, నూర్ నాయక్, మెకానిక్ రాము, మహమ్మద్, రఘు తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చర్చిల్లో ఘనంగా స్త్రీల మైత్రి ఆరాధన

పామిడి: మండలంలోని అన్ని చర్చిల్లో ఆదివారం ఆరాధనోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఎస్ఐ చర్చిల్లో స్త్రీల మైత్రి ఆరాధనోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలే వాక్య పఠనంతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా స్త్రీలను, సంఘాన్ని ఉద్దేశించి పాస్టరమ్మ సువర్ణమ్మ మాట్లాడారు. జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టుకుంటుందన్నారు. దేవుడిపై భయభక్తులు కలిగి ఉండుట జ్ఞానానికి మూలమన్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, వీరయ్య, జయరాజు, జకరయ్య, రత్నరాజు, బుజ్జిబాబు, కరుణాకర్, అబ్రహాం, రాజు, ప్రసాద్, రజని, మంజులమ్మ, ప్రిస్కిల్లా, చంద్రకళ, రేచెల్, మెర్సీ, సారామాధురి, మహిమ, వాణి, సుశీలమ్మ, లత, అంజలి, వందన తదితరులు పాల్గొన్నారు.


సీఎస్ఐ చర్చిలో స్త్రీల మైత్రి ఆరాధన దృశ్యం

నేడు పెద్దమ్మ వార్షికోత్సవం



బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని సచివాలయం వద్ద వెలసిన పెద్దమ్మ తల్లి ఆలయంలో సోమవారం ఏడో వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి బోనాల పండుగ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారి ఆలయాన్ని ప్రజలు వివిధ పూలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారి ఆలయం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

యాడికి: మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ ఈరన్న హెచ్చరించారు. మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న రహదారిలో ఆదివారం సీఐ ఈరన్న తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసుం విధించారు. మద్యం తాగి డ్రైవ్ చేస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. రోడ్డు భద్రత నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటేష్ ఉన్నారు.

నారాయణుడికి ప్రత్యేక పూజలు

పెద్దపప్పూరు: ఆశ్వయిజ మాసం సందర్భంగా ఆదివారం మండలంలోని చిన్నపప్పూరు గ్రామసమీపంలో వెలసిన అశ్వర్థంలో స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే క్షేత్రంలో ఎక్కువ సంఖ్యలో వివాహాలు జరగడంతో ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు. నారాయణస్వామి, శ్రీచక్ర భీమలింగేశ్వర స్వాములను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అలాగే చిన్నయక్కలూరు గ్రామసమీపంలో వెలసిన నారప్పతాత ఆశ్రమంలో నాగమునేంద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

'కోటంక'లో ..

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పప్పుశనగ సాగుకు వేళాయె..


పొలంలో విత్తుకుంటున్న రైతు. (ఇన్‌సెట్‌లో) ట్రాక్టర్‌లో ఎరువులు తీసుకెళ్తున్న దృశ్యం

యల్లనూరు: పప్పుశనగ సాగుకు ట్రాక్టర్లతో దుక్కి దున్ని ఎరువులు భూమిలోకి విత్తి పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. యల్లనూరు మండలంలో సుమారు 8 వేల ఎకరాల్లో పప్పుశనగ పంట సాగు చేయనున్నారు. అయితే ప్రభుత్వం రాయితీ పప్పుశనగ విత్తనాలను సరఫరా చేయకుండా ఆలస్యం చేస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలే కాడెద్దులు కరువైన వేళ....ట్రాక్టరు సేద్యం అన్నదాతలకు బరువైన వేళ. కష్టపడి పప్పుశనగ పంటను సాగు చేసుకుంటే ఈసారి వరుణదేవుడు కరుణించినా .. ప్రభుత్వం కరుణించలేదన్నారు. మండలంలో పాతపల్లి, వెన్నపూసపల్లి, యల్లనూరు, జంగంపల్లి, వెంకటాద్రిపల్లి, కాచర్లకుంట, గడ్డంవారిపల్లి, కల్లూరు తదితర ప్రాంతాల్లో పప్పుశనగ పంటను ఎక్కువ మంది రైతులు సాగు చేస్తారు. ప్రస్తుత సీజన్‌లో యూరియా, డీఏపీ ఎరువులకు రైతులు ఎగబడుతున్నారు. ఎక్కడ చూసినా యూరియా కొరత కారణంగా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

సుబ్బరాయసాగర్‌లో 7.7 మీటర్లకు చేరిన నీటిమట్టం

పుట్లూరు: మండలంలోని సంజీవపురం సమీపంలో ఉన్న సుబ్బరాయసాగర్‌కు పది రోజులుగా నీరు చేరుతోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో హెచ్చెల్సీ ద్వారా చెరువులను నింపితే మినహా గ్రామాల్లో తాగునీటి ఎద్దడికి పరిష్కారం లభించే అవకాశం లేదు. అయితే సుబ్బరాయసాగర్‌కు ఇన్‌ఫ్లో వంద క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటికీ నీటిమట్టం 7.7 మీటర్లకు మాత్రమే చేరుకుంది. అయితే సాగర్ గేట్లను మరమ్మతు చేయడంతో నీరు లీకేజీ అయ్యి వృథాగా పోయింది. సాగర్‌లో 12 మీటర్లకు పైగా నీటి మట్టం చేరుకున్న అనంతరం విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో సుబ్బరాయసాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగేలా చర్యలు తీసుకుని, పూర్తి స్థాయిలో నీరు సరఫరా చేసి, తాగునీటి ఎద్దడి నివారణకు చెరువులను నింపాలని మండల ప్రజలు కోరుతున్నారు.


సుబ్బరాయసాగర్‌కు చేరిన నీరు

కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

పామిడి: వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధిహామీ పథకం కూలీలకు రోజుకు రూ.600 చొప్పున 200 రోజుల పనులతో పాటు వారికి కనీస సౌకర్యాల కల్పన, పనిముట్లు ఇవ్వాలన్నారు. రెండుపూటలా పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రతి వారం చేసిన పనులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ సంఘం పామిడి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడుగా మల్లేష్, అధ్యక్షుడిగా పీట్ల వడ్డే శివకుమార్, ఉపాధ్యక్షులుగా గోవిందు, పెద్ద ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శిగా చంద్ర హరి, కోశాధికారిగా రాజ్యలక్ష్మి, మండల కమిటీ సభ్యులుగా రామాంజనేయులు, హుస్సేన్, సాలమ్మ, సురేంద్ర ఎన్నికయ్యారు.


వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీ సభ్యులు

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

తాడిపత్రి రూరల్: టపాసుల విక్రయాల్లో భద్రతా నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివగంగాధర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన కార్యాలయంలో తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో టపాసులు విక్రయించే లైసెన్సుదారులతో సమావేశమయ్యారు. ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలతో విక్రయాలు జరపాలని సూచించారు. ఫైర్ అధికారుల సూచనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఫైర్ ఆఫీసర్ మోహన్‌బాబు పాల్గొన్నారు.

యల్లనూరు: మండల వ్యాప్తంగా దీపావళి పండుగ నేపథ్యంలో టపాసుల విక్రయానికి పోలీసుల అనుమతి తప్పనిసరని ఎస్ఐ రామాంజినేయరెడ్డి తెలిపారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుంటే టపాసులను సీజ్ చేస్తామన్నారు.


మాట్లాడుతున్న సీఐ శివగంగాధర్‌రెడ్డి

నెట్టికంటి ఆలయ అభివృద్ధిపై నేడు సమావేశం

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా సోమవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఈఓ ఎం.విజయరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలయంలో ప్రధానం గోపురం మినహా మిగిలిన నాలుగు గోపురాలు నిర్మించి 20 సంవత్సరాలు పైగా అయినప్పటికీ ఇంతవరకూ కలశ ప్రతిష్ట నిర్వహించలేదన్నారు. ఈ క్రమంలో త్రిదండి చిన్నజీయర్ స్వామీజీని కలిసి ఆయన సూచనల మేరకు ఈనెల 29, 30, 31 తేదీల్లో దాతల సహకారంతో కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి కుటుంబం బంధుమిత్రులతో కలిసి పండుగలా నిర్వహించుకోవాలని సూచించడంతోపాటు, వారి నుంచి సలహాలు, సూచనలు కోరుతూ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

కాపురాక్స్ అడ్మిన్‌గా లక్ష్మీనారాయణ

శింగనమల(నార్పల): నార్పల మండలం కాపు రాక్స్ అడ్మిన్‌గా పసుపులేటి లక్ష్మీనారాయణను నియమించారు. అనంతపురం ఉమ్మడి జిల్లా బలిజ సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తనను ఎంపిక చేసినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. నార్పల మండలంలో బలిజల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పెద్దవడుగూరు: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో 2012–13లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న వేదిక పైకి ఆనాటి ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సన్మానించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని రోజంతా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నేడు నిరసన


సాకే శైలజానాథ్

శింగనమల: నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలు హరిస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రంలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి , నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాకే శైలజనాథ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించే కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కల్తీ మద్యంపై నేడు ధర్నా


నైరుతి రెడ్డి

గుత్తి: గుత్తిలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్ద సోమవారం కల్తీ మద్యానికి వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.30 గంటలకు ఆర్అండ్ బీ బంగ్లా వద్ద నుంచి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.

పెరటి తోట పరిశీలన


ఉపాధ్యాయుడు ఓబులేసు దంపతులు పెరట్లో పెంచిన తోటను పరిశీలిస్తున్న ఎంపీ అంబికా

గుత్తి: గుత్తిలో ఉపాధ్యాయుడు ఓబులేసు, జ్యోతి దంపతులు తమ ఇంటి పెరట్లో పెంచిన తోటను ఆదివారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరిశీలించారు. తోటలో పెంచిన కూరగాయలు, ఆకు కూరలు చూసి ఉపాధ్యాయ దంపతులను అభినందించారు. అనంతరం ఎంపీ ప్రభుత్వాస్పత్రి ముందు బస్సు షెల్టర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణయ్య ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు 'రచ్చబండ'

శింగనమల: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు శింగనమల మండలంలో నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పూల ప్రసాద్ ఆదివారం తెలిపారు. మండలంలోని ఉల్లికంటిపల్లి, ఉల్లికల్లు, కొరివిపల్లి, అలంకరాయునిపేట, జూలకాల్వ, పి.జలాలపురం గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.